ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.01.2026 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు అహ్మదాబాద్ లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.
2. స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా ఈరోజు జాతీయ యువజన దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డయలాగ్ 2026 ముగింపు సమావేశంలో ప్రధానమంత్రి ఈ సాయంత్రం ప్రసంగిస్తారు.
3. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఈ ఉదయం PSLV-C62 రాకెట్ ప్రయోగం విఫలమైంది.
4. దేశంలో అనేక ప్రాంతాల్లో ఈరోజు దట్టమైన పొగమంచు , చలి కొనసాగుతున్నాయి.

**FUR. REV. PM-GUJARAT:**

గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న మహాత్మా మందిరంలో ఈరోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, జర్మనీ ఛాన్సలర్ మెర్జ్ మధ్య సమావేశం జరిగింది. ఛాన్సలర్ మన దేశానికి రావడం ఇదే తొలిసారి. ఈ సందర్శన ఇండో-జర్మన్ సంబంధాలలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని సూచిస్తుంది. వివిధ రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి ఇద్దరు నేతలు చర్చలు జరిపారు. ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకున్న భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యంలో సాధించిన పురోగతిని కూడా ఉభయ నేతలు సమీక్షించారు.

ఈ ద్వైపాక్షిక చర్చలు ప్రధానంగా వాణిజ్యం, పెట్టుబడులు అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించాయి. అదే సమయంలో రక్షణ, హరిత సుస్థిర అభివృద్ధి సైన్స్ అండ్ రీసెర్చ్ రంగాలలో కీలక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడం గురించి కూడా చర్చించారు. ప్రాంతీయ అంతర్జాతీయ సమస్యలపై తమ అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు, పరిశ్రమల అగ్రనేతలతో కూడా వారు సమావేశం కానున్నారు.

అంతకుముందు, ఇద్దరు నాయకులు సబర్మతి ఆశ్రమంలో నివాళులర్పించారు. మహాత్మా గాంధీ నివసించిన 'హృదయ్ కుంజ్'ను వారు సందర్శించి, అక్కడ చరఖాపై నూలు వడికే సాంప్రదాయ పద్ధతిని వీక్షించారు. ఈ ఉమ్మడి మానవ వారసత్వం భారత్, జర్మనీ ప్రజల మధ్య స్నేహ వారధిగా పనిచేస్తుందని, నేటి ప్రపంచానికి గాంధీజీ బోధనలు ఎంతో సందర్భోచితంగా ఉన్నాయని జర్మనీ ఛాన్సలర్ నొక్కి చెప్పారు. అనంతరం , ఇద్దరు నాయకులు అహ్మదాబాద్‌లోని సబర్మతి రివర్‌ఫ్రంట్‌లో జరిగిన అంతర్జాతీయ గాలిపటాల పండుగలో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో 50 దేశాలకు చెందిన 135 మంది గాలిపటాలు ఎగురవేసే వారితో పాటు, దేశంలోనూ గుజరాత్ నలుమూలల నుండి 900 మందికి పైగా పాల్గొంటున్నారు.

**NSD**

**VP - YOUTH DAY**:

ఈరోజు **జాతీయ యువజన దినోత్సవం.** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఉపరాష్ట్రపతి ఎన్‌క్లేవ్‌లో స్వామి వివేకానందకు నివాళులర్పించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో రాధాకృష్ణన్ స్వామి వివేకానంద జీవితం ఆయన బోధనలు అంతర్గత శక్తి, క్రమశిక్షణ నిస్వార్థ సేవలను అర్థవంతమైన జీవితానికి పునాదులుగా పేర్కొన్నారని చెప్పారు. అలాగే స్వామి వివేకానంద యువజనులలో దేశ భక్తిని రగిలించారని, దేశాభివృద్ధి కోసం యువతలో

ఆత్మవిశ్వాసాన్ని నింపారని ఆయన కొనియాడారు. స్వామి వివేకానంద ఆశయాలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఉప రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

**SHAH - YOUTH DAY**:

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పౌరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించవద్దనే సందేశాన్ని ఇచ్చే స్వామి వివేకానంద ఆలోచనలు, యువతలో కర్తవ్య నిష్ఠను దేశభక్తిని మేల్కొల్పుతున్నాయని, తద్వారా వికసిత భారత నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. స్వామి వివేకానంద దేశ యువతను భారతీయ జ్ఞానం, సంప్రదాయం, తత్వశాస్త్రం ఆధ్యాత్మికతతో అనుసంధానం చేశారని, వాటి ఖ్యాతిని ప్రపంచ వేదికల వరకు తీసుకెళ్లారని ఆయన కొనియాడారు. రామకృష్ణ మిషన్ ద్వారా స్వామి వివేకానంద సామాజిక సేవలో ఉన్నతమైన ఆశయాలను నెలకొల్పారని మంత్రి తెలిపారు.

**NSD**

**PM-YOUTH DAY VBYLD**:

ఈరోజు దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ వేడుకల సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం న్యూఢిల్లీలో జరగనున్న 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026' ముగింపు సెషన్‌లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన సుమారు మూడు వేల మంది యువతతో పాటు, అంతర్జాతీయ ప్రవాస భారతీయ యువ ప్రతినిధులతో ప్రధాని ముచ్చటించనున్నారు. ఈ

కార్యక్రమంలో అత్యంత కీలకమైన ఘట్టంగా, పది విభిన్న అంశాలపై ఎంపిక చేసిన యువ ప్రతినిధులు తమ తుది ప్రజెంటేషన్లను ప్రధానమంత్రికి సమర్పించనున్నారు. దేశాభివృద్ధిలో కీలకమైన రంగాలపై యువత ఆలోచనలు, వారి దృక్పథం  ఆచరణాత్మక పరిష్కారాలను ఈ వేదిక ద్వారా ప్రధాని ముందు ఉంచనున్నారు. అంతేకాకుండా, భారతదేశ అభివృద్ధి ప్రాధాన్యతలు  దీర్ఘకాలిక దేశ నిర్మాణ లక్ష్యాలపై యువకులు రాసిన ఉత్తమ వ్యాసాలతో కూడిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 వ్యాస సంకలనాన్ని' కూడా ప్రధాని మోదీ ఈ సందర్భంగా విడుదల చేయనున్నారు.

**NSD**

**VIKSIT BHARAT YOUNG LEADERS DIALOGUE**

**వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్** (Viksit Bharat Young Leaders Dialogue), ఇప్పుడు రెండవ ఎడిషన్‌లో ఉంది. ఇది భారతీయ యువతకు  జాతీయ నాయకత్వానికి మధ్య ఒక వ్యవస్థీకృత చర్చా వేదికను కల్పించడానికి రూపొందించబడిన జాతీయ వేదిక. రాజకీయ అనుబంధాలు లేని ఒక లక్ష మంది యువతను రాజకీయాల్లో భాగస్వాములను చేయాలని  వికసిత భారత్ కోసం వారి ఆలోచనలను నిజం చేయడానికి వారికి ఒక జాతీయ వేదికను అందించాలని ప్రధానమంత్రి స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఇచ్చిన పిలుపునకు అనుగుణంగా ఈ డైలాగ్ నిర్వహిస్తున్నారు

**NSD**

**JOSHI - IRENA**

అభివృద్ధి ఆశయాలతో రాజీ  పడకుండా, అభివృద్ధి చెందుతున్న దేశాలలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికి అంతర్జాతీయ సహకారం అందించాలని మన దేశం పిలుపునిచ్చింది. నిన్న యూఏఈలోని అబుదాబిలో జరిగిన **16వ IRENA (ఇంటర్నేషనల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఏజెన్సీ) అసెంబ్లీ**లో కొత్త  పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి **ప్రహ్లాద్**

**జోషి** ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన పరివర్తనకు అపూర్వమైన పెట్టుబడి సహకారం అవసరమని మంత్రి పేర్కొన్నారు. మన దేశం తన అనుభవాన్ని, సంస్థాగత సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకోవడానికి అన్ని సభ్య దేశాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని జోషి తెలిపారు.

[S/B-PRALHAD JOSHI/ IRENA-22 SECS]

**NSD**

**REV. DAY ISRO-PSLV-C62:**

శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి ఈ ఉదయం ప్రయోగించిన **PSLV-C62 (64వ మిషన్)** లో సాంకేతిక లోపం తలెత్తింది. ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ ( EOS-N1) మరో 14 వాణిజ్య పేలోడ్‌లను మోసుకెళ్తున్న ఈ రాకెట్ , మూడవ దశ ( PS3 stage) ముగిసే సమయంలో అసాధారణ పరిస్థితిని ఎదుర్కొంది. ఇస్రో ఛైర్మన్ **డాక్టర్ వి. నారాయణన్** మాట్లాడుతూ.. పిఎస్ఎల్వి ( PSLV) అనేది రెండు ఘన ( solid) రెండు ద్రవ ( liquid) దశలతో కూడిన నాలుగు దశల వాహక నౌక అని వివరించారు. మూడవ దశ ముగిసే వరకు వాహనం పనితీరు ఆశించిన విధంగానే ఉందని ఆయన తెలిపారు. అయితే , మూడవ దశ ముగింపు సమయానికి వాహనం యొక్క **'రోల్ రేట్స్' (roll rates)** లో స్వల్పంగా ఎక్కువ అస్థిరత గమనించామని , దానివల్ల విమాన ప్రయాణ మార్గంలో ( flight path) మార్పు చోటుచేసుకుందని ఆయన చెప్పారు.

**NSD**

**IMD-WEATHER**:

ఈరోజు ఉత్తరప్రదేశ్‌లో దట్టమైన నుండి అతి దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ( IMD) **'ఆరెంజ్ అలర్ట్'** జారీ చేసింది. ఐఎండి సమాచారం ప్రకారం, ఈరోజు హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో శీతల

గాలుల నుండి తీవ్రమైన శీతల గాలులు వీచే అవకాశం ఉంది. రాబోయే 3 నుండి 4 రోజుల వరకు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం ఉత్తరాఖండ్‌లలో దట్టమైన పొగమంచు పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ సంస్థ అంచనా వేసింది. అలాగే హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్, సౌరాష్ట్ర, కచ్ ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో శీతల గాలులు వీస్తాయని ఐఎండి పేర్కొంది. రాబోయే 2 రోజుల్లో తూర్పు ఈశాన్య భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ తగ్గుతాయని, అలాగే రాబోయే 3 రోజుల్లో మధ్య భారతదేశంలో ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ పెరుగుతాయని అంచనా వేయబడింది.

**NSD**

**CRICKET:**

వడోదరలో నిన్న రాత్రి జరిగిన తొలి వన్డేలో భారత్ నాలుగు వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌పై ఘనవిజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో 301 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా , 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 306 పరుగులు చేసి విజయం సాధించింది.

**NSD**

**GAURAV::SUSHMA** **DP-I**
**12-01-2026**
**REV. PM-GUJARAT**

**The meeting is underway between Prime Minister Narendra Modi and German Chancellor Merz at Mahatma Mandir in Gandhinagar, Gujrat today. This visit, being the Chancellor’s first to the country, marks an important chapter in Indo-German relations as both leaders are undergoing discussions to enhance cooperation across a wide spectrum of sectors. Both the leaders are also reviewing the progress made in the India-Germany Strategic Partnership, which has recently completed 25 years. The**

**bilateral discussions focus on trade, investment, and high-end technology, while also advancing critical partnerships in defense, green sustainable development, and science and research. The leaders are set to exchange perspectives on pressing regional and global issues, and engage with top industry heads and.**

**Earlier, both the leaders paid tributes at the Sabarmati Ashram. Both the leaders ,visited 'Hriday Kunj', the former residence of the Mahatma, where they observed the traditional process of spinning the charkha. Both leaders expressed deep respect for Mahatma Gandhi's values of simplicity, self-reliance, and his unwavering commitment to truth and ahimsa. Deeply moved by the experience, Chancellor Friedrich Merz noted in the visitor's book that Mahatma Gandhi's firm belief in the power of freedom continues to serve as an inspiration for all. He emphasized that this shared human legacy acts as a bridge of friendship between the people of India and Germany, highlighting that Gandhiji's teachings remain profoundly relevant in today's world.** Both the leaders also participated in the International Kite festival at Sabarmati Riverfront in Ahmedabad. The three day festival features one hundred and thirty-five kite flyers from fifty nations, along with more than 900 of participants from across India and Gujarat. The special attractions of the three-day festival include night kite flying on January 13th, heritage havelis, and a dedicated kite museum, among others. This year, kites based on the 'Operation Sindoor' theme, in particular, have sparked great curiosity.

**Aparna Khunt, Gandhinagar, MAIL, 1141 HRS**
**SJ** **MP-I**
**12.01.2026**
**PM-YOUTH DAY VBYLD**

Today is National Youth Day. It commemorates the birth anniversary of Swami Vivekananda. On the occasion, Prime Minister Narendra Modi will participate in the concluding session of the Viksit Bharat Young Leaders Dialogue 2026 this evening in New Delhi. Mr Modi will interact with around three thousand youth from across the country, along with young delegates representing the international diaspora. Selected participants will make their final presentations to the Prime Minister across ten thematic tracks, sharing youth-led perspectives and actionable ideas on key areas of

national importance. During the programme, Prime Minister will release Essay Compilation for Viksit Bharat Young Leaders Dialogue 2026, comprising selected essays authored by young participants on India's developmental priorities and long-term nation-building goals. **More from our Correspondent:-**

**(V/C- FOR MORNING BULLETIN)**

***The Viksit Bharat Young Leaders Dialogue, now in its second edition, is a national platform designed to facilitate structured engagement between India's youth and national leadership. Viksit Bharat Young Leaders Dialogue aligns with the Prime Minister's Independence Day call to engage one lakh youth in politics without political affiliations and provide them a national platform to make their ideas for Viksit Bharat, a reality. Viksit Bharat Young Leaders Dialogue 2026, being held from 9th to 12th January, has witnessed participation from over 50 lakh youth across the country at various levels. The young leaders converging at the national-level championship have been selected through a rigorous, merit-based three-stage selection process, comprising a nationwide digital quiz, an essay challenge, and state-level vision presentations. The second edition of the Dialogue builds upon the success of its inaugural edition with key new additions, including the introduction of Design for Bharat, Tech for Viksit Bharat - Hack for a Social Cause, expanded thematic engagements, and international participation for the first time, further strengthening the Dialogue's scope and impact.***

**ANUPAM MISHRA/0417/HRS**

**GAURAV DP-I 12-01-2026**

**SHAH - YOUTH DAY**

Union Home Minister Amit Shah today paid tributes to Swami Vivekananda on his birth anniversary and extended greetings to all citizens on National Youth Day. Mr Shah said that Swami Vivekananda's thoughts, which convey the message of not stopping until one achieves the goal, are awakening a sense of duty and patriotism among the youth and are accelerating the building of a developed India. He said, Swami Vivekananda connected the youth of the country with India's knowledge,

tradition, philosophy, and spirituality, and carried its reach to global platforms. The Minister said that, through the Ramakrishna Mission, Swami Vivekananda also established ideals of social service.

**<><>DIPENDRA/1134 HRS**

**NASEEM DP-I 12-01-2025**

**VP- VIVEKANANDA**

Vice President C P Radhakrishnan today paid tribute to Swami Vivekananda on his birth anniversary at the Vice President's Enclave. In a social media post, Mr Radhakrishnan said that Swami Vivekananda's life and teachings emphasised inner strength, self-discipline, and selfless service as the pillars of a purposeful life. He also said that Swami Vivekananda ignited national pride and instilled confidence among the youth to work for the nation's progress. The Vice President expressed hope that Swami Vivekananda's ideals continue to be a guiding light for generations.

**<><>NITIKA/AKSHIT/1058 HRS**

India has called for international cooperation to support developing countries in scaling up renewable energy capacity without compromising development aspirations. Minister for New and Renewable Energy Pralhad Joshi made the remarks at 16th IRENA Assembly in Abu Dhabi, UAE yesterday. The minister noted that the global energy transition will require unprecedented investment and cooperation. Mr Joshi stated that India stands ready to share its experience, institutions and technical expertise and to work closely with all member countries.

**[S/B-PRALHAD JOSHI/ IRENA-22 SECS]**

**GAURAV::SUSHMA DP-I 12-01-2026**

**REV. DAY ISRO-PSLV-C62**

The 64th mission of the PSLV-C62, carrying an Earth Observation Satellite (EOS-N1) and 14 other commercial payloads, encountered an anomaly toward the end of the PS3 stage after its launch from the Satish Dhawan Space Centre in Sriharikota this morning. ISRO Chairman Dr. V. Narayanan said that the PSLV is a four-stage launch vehicle with two solid stages and two liquid stages. He said that the performance of the vehicle up to the end of the third stage was as expected. However, close to the end of the

third stage, a slightly higher disturbance in the vehicle’s roll rates was observed, followed by a deviation in the flight path. He added that the data is currently being analysed. Earlier, the 64th mission lifted off, marking a crucial flight for the 44.4-metre-tall, four-stage PSLV-C62 rocket. The PSLV was carrying an Earth observation satellite along with 14 other commercial payloads for both domestic and overseas customers.

**Henry/Vijayawada/MAIL/1148 HRS**

**SJ MP-I 12-01-2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for dense to very dense fog conditions in Uttar Pradesh today. According to the IMD, cold wave to severe cold wave conditions will also likely be over Himachal Pradesh, Rajasthan and West Uttar Pradesh today. The weather agency has also forecast dense fog conditions to continue to prevail over Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh, Jammu and Kashmir, Punjab, Rajasthan, Sub Himalayan West Bengal, Sikkim and Uttarakhand till next 3 to 4 days. IMD also predicted cold wave conditions at isolated places over Haryana, Chandigarh, Delhi, Punjab, Saurashtra, Kutch and Uttarakhand. Minimum temperatures are expected to gradually fall by 2 to 3 degrees Celsius over east and Northeast India during next 2 days and gradually rise by 2 to 3 degrees Celsius over Central India during next 3 days.

**AKSHIT/0720**

In Men’s cricket, hosts India defeated New Zealand by four wickets in the first ODI of the three-match series at Vadodara, Gujarat last night. Chasing a target of 301 runs, India scored 306 for six in 49 overs. In Women’s Premier League Cricket, Gujarat Giants beat Delhi Capitals by 4 runs in Navi Mumbai.